



RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక




అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 255 | 06 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8




# ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం

## ఇ-క్యాబినెట్ సమావేశం ముఖ్యంశాలు

అమరావతి






తే.06%-02-%2025 దీ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుచున్నది.

రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద కార్పొరేట్ దిగ్గజాలు రాష్ట్రానికి వచ్చి పలు ఒప్పందాలు చేసుకోవడం జరుగుచున్నది. 2

## ఏపీ క్రీడాకారులకు తీపికబురు - ప్రోత్సాహకాలు ప్రకటించిన ప్రభుత్వం

181 మంది క్రీడాకారులకు రూ.7.96 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

మంత్రి మండిపల్లి, శాప్ ఛైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా



## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఈ నెల 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ

2 నెలల్లో యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు

అర్హులకే ఆర్థిక చేయూతనివ్వండి : మంత్రి సవిత

విజయవాడ



ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు 2

## విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం :జగన్

భయపడో, రాజీపడో వెళ్లిపోతే ఎలాగని జగన్ ప్రశ్న

ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని వ్యాఖ్య

అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదన్న జగన్

లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్న

ఎవరినో ఒకరిని ఇరికించడం వాళ్లకు అలవాటేనని మండిపాటు



అమరావతి

వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో 2

## మంత్రులు ఇలాగే ఉంటే కుదరదు... ఎవరినీ ఉపేక్షించను: సీఎం చంద్రబాబు

ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో మాట్లాడిన చంద్రబాబు

తొలి ఆరు నెలలు మంత్రులను పట్టించుకోలేదని వెల్లడి

మంత్రులు ఇక గేర్లు మార్చాల్సిందేనని స్పష్టీకరణ 2

అమరావతి

## అమరావతిలో పనులకు అభ్యంతరం లేదన్న కేంద్ర ఎన్నికల సంఘం

ఏపీలో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు

అమల్లో ఉన్న కోడ్

పనులకు అనుమతి కోరుతూ ఈసీకి లేఖ రాసిన సీఆర్డీఏ

అనుమతి ఇస్తూ తిరిగి లేఖ రాసిన ఈసీ

అమరావతి

ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం తియ్యని కబురు చెప్పింది. అమరావతిలో పనులకు అభ్యంతరం లేదని ఈసీ స్పష్టం చేసింది. ఈ 2




## ఏపీలో వింత వ్యాధి.. ఆ ప్రాంత ప్రజలకు హెచ్చరిక.. ఆంధ్రప్రదేశ్‌లో అకస్మాత్తుగా కోళ్లుకు వింత వ్యాధి

చనిపోయిన దాదాపు లక్ష కోళ్లు.

ప్రభావిత ప్రాంత ప్రజలు కోళ్ల మాంసం తినకూడదని అధికారులు సూచన.

ఏపీలో వింత వ్యాధి.. ఆ ప్రాంత ప్రజలకు హెచ్చరిక..

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా

ఆంధ్రప్రదేశ్: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కోళ్లలో ప్రస్తుతం ఒక వింత వ్యాధి వ్యాపిస్తోంది. దాదాపు 4 లక్షల కోళ్లు ప్రభావితమయ్యాయి. సమాచారం అందుకున్న పశువైద్య శాఖ అధికారులు కోళ్ల ఫారాలలో తనిఖీలు 2



# ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం

## ఇ-క్యాబినెట్ సమావేశం ముఖ్యంశాలు

ఇప్పటి వరకూ రూ.6,78,345 కోట్ల విలువైన పెట్టుబడులకు సంబందించి 34 ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. తద్వారా 4,28,705 మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

1. పరిశ్రమలు మరియు వాణిజ్యం

-2024-29 ఐదేళ్ల కాలానికి సంబందించి రూపొందించిన పలు విధానాలైన %AP MSME &% ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ పాలసీ (%MEDP), AP% ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ (%FPP%), ఆంధ్రప్రదేశ్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ మరియు ఏపీ టెక్స్‌టైల్, అపెరల్ %ఇ% గార్మెంట్స్ (%టూ+%) పాలసీల సవరణల కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విభిన్న ప్రతిభావంతులు మరియు మహిళా ఎంటర్ప్రెన్యూర్స్ ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

-బి.సి., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, విభిన్న ప్రతిభావంతులు మరియు మహిళా ఎంటర్ప్రెన్యూర్స్ ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పలు ప్రోత్సాహాలను పెంచండం జరిగింది.

-35% పెట్టుబడి రాయితీని 45% నికి పెంచడం జరిగింది.

-ఇప్పటి వరకూ మేన్యూఫ్యాక్చరింగ్ ఆక్టివిటీస్ కు ఈ పెట్టుబడి రాయితీ అందజేయడం జరుగుతుంటే, ఇకపై రవాణా, లాజిస్టిక్స్ ఆక్టివిటీస్ కు కూడా 45% రాయితీని గరిష్టంగా రూ. 75 లక్షల వరకూ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

- కొత్తగా పెట్టుబడులు పెట్టే వారికే ఈ పెట్టుబడి రాయితీలు వర్తిస్థాయి.

-ఇంతకు ముందు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు భూమి విలువపై 50 శాతం రాయితీని గరిష్టంగా రూ.2.00 లక్షలు ఇవ్వడం జరిగేది.

-కానీ నేడు తీసుకున్న నిర్ణయం ప్రకారం 75 శాతం రాయితీని గరిష్టంగా రూ.25 లక్షలు ఇవ్వడం జరుగుతుంది.

-అదే విధంగా ఇంతకు ముందున్న %మీవీజుణా%-4.0 పాలసీలో మహిళలు, బి.సి. మరియు విభిన్న ప్రతిభావంతులకు ఆరు సంవత్సరాల పాటు విద్యుత్ రాయితీగా ప్రతి యూనిట్ కు రూ.1/- ఇవ్వడం జరిగేది. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ రాయితీగా ప్రతి యూనిట్ కు రూ.1.50 లు ఐదు సంవత్సరాల పాటు ఇవ్వడం జరిగేది.

-ఇప్పుడు అన్ని వర్గాలకు అంటే మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ మరియు విభిన్న ప్రతిభావంతులకు విద్యుత్ రాయితీగా ప్రతి యూనిట్ కు రూ.1.50 లు ఐదు సంవత్సరాల పాటు ఇవ్వడం జరుగుతుంది.

-స్టేట్ జి ఎస్ టి రీయింబర్స్ మెంట్ ప్రోత్సాహాన్ని ఐదు సంవత్సరాల పాటు అన్ని వర్గాల వారికి ఇవ్వడం జరుగుతుంది.

2. పరిశ్రమలు మరియు వాణిజ్యంలి

-తే.30.01.2025 దీన జరిగిన స్టేట్ ఇన్వెస్టుస్మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం సిఫార్సుల ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-కొన్ని రకాల ప్రోత్సాహాలను ప్రభుత్వం వారు అందజేయాలని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఎలీప్, ఇఎంసి ( కొప్పర్తి) తదితర కంపెనీలు కోరిన అంశంపై రాష్ట్ర మంత్రి మండలి చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

-కోరమండల్ ఇంటర్నేషన్ లిమిటెడ్ వారు కోరిన విధంగా పది సమాన వాయిదాల్లో పెట్టుబడి రాయితీ 30 శాతాన్ని, రికార్బొనైజేషన్ ప్రోత్సాహాన్ని పది సమాన వాయిదాల్లో 25 శాతాన్ని, విద్యుత్ రాయితీగా ప్రతి యూనిట్ కు రూ.2/- ల చొప్పున పదేళ్ల పాటు ఏడాదికి గరిష్టంగా 3.50 కోట్ల యూనిట్లకు రాయితీని మరియు పే రోల్ కాస్టుపై 20 శాతం రాయితీని ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదించింది.

-కోరమండల్ ఇంటర్నేషన్ లిమిటెడ్ వారు రాష్ట్రంలో రూ.1539 కోట్ల పెట్టుబడులు, 750 మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి.

-అదే విధంగా ఎలీప్ వారికి ఇంతకు ముందు తూర్పు గోదావరి జిల్లాలోని బాలభద్రాపురం లో 34.19 ఎకరాలు భూమిని కేటాయించండ జరిగింది. ఇప్పుడు వారి కోరిక మేరకు ఆ భూమికి బదులుగా అనకాపల్లి జిల్లా కోడూరు గ్రామంలో 31.77 ఎకరాలు కేటాయించడం జరిగింది. తద్వారా రూ.305 కోట్ల పెట్టుబడులు మరియు ఆరు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి.

3.రెవిన్యూ (ల్యాడ్స్)లి

-ఏపీ హక్కుల భూమి మరియు పట్టాదార్ పాస్ పుస్తకాల చట్టం, 1971 (చట్టం నెం.26/1971) లోని సెక్షన్ 5 (1), (2) %ఇ% (4) సవరణ కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

- రెవిన్యూ వివాదాల పరిష్కారానికి ఇప్పటి వరకూ ఫస్టు అప్పిలేట్ అథారిటీ ఎం.ఆర్.ఓ. ఉండే వారు, ఆయన తిరస్కరిస్తే తదుపరి జిల్లా రెవిన్యూ అధికారి చూసేవారు.

-రెవిన్యూ వివాదాల పరిష్కానికై జిల్లా నలు మూలల నుండి డి.ఆర్.ఓ. కోసం జిల్లా కేంద్రానికి రావడం ఎంతో కష్టం కాబట్టి, ఆ అధికారాన్ని ఆర్.డి.ఓ.కు మార్చుతూ నేడు మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

4.జలవనరుల శాఖ

-2014-2019 మధ్యకాలంలో ఆంధ్ర ప్రదేశ్‌లో నీరు చెట్టు కార్యక్రమం కింద చేపట్టిన పనుల పెండింగ్ బిల్లుల చెల్లింపు మరియు పనుల తనిఖీ మరియు నీరు చెట్టు పనులను అమలు చేసిన 386 మంది ఇంజనీర్లపై చేపట్టిన క్రమశిక్షణా చర్యలను ఉపసంహరించుకొనేందుకు చేసిన ప్రతి పాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఈ విషయంలో గత ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంలో ఆ పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లపై విజిలెన్సు కేసులు, వారికి బిల్లులు చెల్లించ కుండా హింసపెట్టిన విషయం అందరికీ తెలిసిందే. చాలా మంది కాంట్రాక్టర్లు కూడా మరణించడం జరిగింది.

6.జలవనరుల శాఖ

-పోలవరం ప్రాజెక్టులోని ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో హౌసింగ్ బ్యాలెన్స్ పనుల కోసం తాజాగా టెండర్లు పిలవడానికి చేసిన ప్రతిపాదనతో పాటు ప్రస్తుతం అమల్లో ఉన్న కాంట్రాక్టులను రద్దు చేసేందుకు మరియు ధరల సర్దుబాటుకు సంబంధించి జి.ఓ. ఎంఎస్. నెం. 62, డబ్ల్యూఆర్ (సంస్కరణలు) డిపార్టుమెంట్, తేది:30.11.2021 లో జారీ చేసిన ఉత్తర్వులను పరిగణలోకి తీసుకునేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-2027 కల్లా ఈ ప్రాజక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో నిర్వాశితులకు సత్వరమే న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర మంత్రి మండలి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

-ఈ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద నిర్మించే దాదాపు 50 హౌసింగ్ కాలనీల్లో అన్ని మౌలిక వసతుల కల్పనతో పాటు సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

6.రెవిన్యూ (దేవాదాయ)

-%ఋణ%లో నూతన పోస్టుల సృష్టికి బదులుగా ప్రస్తుతం ఉన్న 15 పోటు వర్కర్స్ (సీనియర్) పోస్టులను పోటు సూపర్‌వైజర్ల స్థాయికి అంటే సీనియర్ అసిస్టెంట్ కేడర్‌కు సమానంగా రూ. 40970-124380 (%రూా%-2022) పెంచేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-తిరుపతిలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోవడం వల్ల అందుకు తగ్గట్టుగా స్వామి వారి ప్రసాదం అయిన లడ్డూలను తయారు చేయడంలో ఎటు వంటి లోపాలకు తావు లేకుండా ఉండేందుకై మరియు తగు నాణ్యతా ప్రమాణాలను పాటించేందుకై పోటు వర్కర్స్ (సీనియర్) పోస్టులను పోటు సూపర్‌వైజర్ల స్థాయికి పెంచడం జరిగింది.

8.రెవిన్యూ (రిజిస్ట్రేషన్స్-1)

-రిజిస్ట్రేషన్ %ఇ% స్టాంపుల విభాగంలో పత్రాల నమోదు కోసం డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ముందస్తు నియామకం ద్వారా నమోదు) ప్రవేశపెట్టేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రద్దీని తగ్గించేందుకు మరియు రిజిస్ట్రేషన్ విషయంలో ప్రజలు ఎటు వంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకై విధానం ఎంతో దోహదపడుతుంది.

9.రెవిన్యూ (ల్యాడ్స్)

-చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిదిలో తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామంలో %ఇ% కోట మండలం కొత్తపట్నం గ్రామంలో అనధికారికంగా ఆక్యుపేషన్ లో ఉన్న రైతులకు కొన్ని షరతులకు లోబడి జి.ఓ.ఎంఎస్. నెం.571, %Rev. (Assign.1) Dept., Dt%:14.09.2012 ను సడలిస్తూ ఏక కాల ప్రత్యేక పరిహారం క్రింద ఎకరానికి రూ.8 లక్షలు చొప్పున మొత్తం రూ.78,84,83,200/- లను ఎక్స్‌గ్రేషియా మంజూరుకు చేసిన ప్రతి పాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

10.ప్రణాళికా శాఖ

-ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ సొసైటీ మరియు కెపాసిటీ బిల్డింగ్ పాలసీ 2025" ముసాయిదా ఆమోదం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నున్న మర్రిచెన్నారెడ్డి హెచ్.ఆర్.డి. సెంటర్ తరహాలో కేంద్ర ప్రభుత్వ పాలసీలకు తగ్గట్టుగా మన రాష్ట్ర రాజధాని అమరావతిలో కూడా అటు వంటి సెంటర్ ను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

-అనంతపూర్ లో నిర్మించిన కస్టమ్స్ శిక్షణా కేంద్రంలో కల్పించిన అన్ని వసతులను మంత్రులతో కూడిన కమిటీ పరిశీలించి అమరావతిలో నిర్మించే సెంటర్ లో కూడా ఆయా వసతులను కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

-ఈ విధానం ద్వారా "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" లక్ష్యాలకు అనుగుణంగా నైపుణ్యం, స్థితిస్థాపకత మరియు కార్యాచరణ నైపుణ్యాన్ని పెంపొందించడానికి అవకాశం ఏర్పడు తుంది.

-సమగ్ర వృద్ధికి అత్యాధునిక సాంకేతికతల కోసం భవిష్యత్ సన్నద్ధకై నైపుణ్యాలతో ప్రభుత్వ ఉద్యోగులకు సాధికారత కల్పించడం

-రాష్ట్ర సామర్థ్యాలు మరియు డెలివరీ మెకానిజమ్‌లను మెరుగుపరచడం, పటిష్టమైన పాలనా పద్ధతులను పొందుపరచడం ద్వారా రాష్ట్ర సంస్థలను బలోపేతం చేయడం

-నిర్ధేశిత రంగం యొక్క సామర్థ్యం, అభివృద్ధిని వేగవంతం చేయడం - అధిక ప్రాధామ్య ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవడం

11. రాష్ట్రం మరియు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని క్రమంగా తగ్గించాలనే లక్ష్యంతో గ్రీన్ ఎనర్జి పాలసీని రూపొందించడం జరిగింది. అందుకు తగ్గట్టుగా ఇంధన శాఖ చేసిన పలు ప్రతిపాదలను నేడు మంత్రి మండలి ఆమోదించింది. దాదాపు 3,200 మెగా వాట్ల సోలార్ పవర్ కెపాసిటీని కేటాయించాలని పలు కంపెనీలు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తద్వారా దాదాపు రూ.5,500 కోట్ల పెట్టుబడులు, 3,500 మంది ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. ఇంతకు ముందు కేటాయించని ప్రాంతాల్లో ఈ సోలార్ పవర్ కెపాసిటీని కేటాయించండ జరుగుతుంది.లి

-%వీ/ం% ఎకోరెన్ ఎనర్జి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అభ్యర్థనపై ఇతర డెవలపర్‌లకు సామర్థ్యాల బదిలీకి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ కు అనంతపురం జిల్లా గంగవరం గ్రామంలో 400 మెగావాట్ల సోలార్ పవర్ కెపాసిటీ కేటాయింపునకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-%వీ/ం రాూజుూ రాూరాూ= వీనూ%1 ప్రైవేట్ లిమిటెడ్ కు అనంతపురం జిల్లా బోడయపల్లి గ్రామం మరియు వైఎస్ఆర్ జిల్లా కోడూరు గ్రామంలో 300 మెగావాట్ల సోలార్ పవర్ కెపాసిటీ కేటాయింపుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జి పాలసీ %-% 2024 ప్రకారం %ఱ) వీ/ం% అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్, %ఱఱ) వీ/ం% కడప రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ %ఇ ఱఱఱ) వీ/ం% ఆస్పారీ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ కు విద్యుత్ ప్రాజెక్టుల కేటాయింపు కోసం %వీ/ం% ఎకోరెన్ ఎనర్జి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేసిన అభ్యర్థనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-వైఎస్ఆర్ జిల్లాలోని గోవిందపల్లి దిగువ తదితర గ్రామాల్లో మరియు నంద్యాల జిల్లాలోని మాయలూరు గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను లీజు ప్రాతిపదికన %వీ/ం రాూజుూ రాూ-రాూ= వీనూ%2 ప్రైవేట్ లిమిటెడ్ (300 మెగావాట్ల సోలార్ పవర్ కెపాసిటీ ప్లాంట్) కు కేటాయింపుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-%M/s%.మేఘా ఇంజనీరింగ్ %ఇ% ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వారు అన్నమయ్య జిల్లా చింతలకుంట సమీపంలోని 2000 మెగావాట్ల కొమ్మూరు %ూూా% ప్రాజెక్ట్ నెలకొల్పేందుకు చేసిన అభ్యర్థనపై చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-అల్లూరి సీతారామరాజు జిల్లా గుజ్జిలి గ్రామంలో 1500 మెగావాట్ల %ఇ% చిట్టంవలస గ్రామంలో 800 మెగావాట్ల పంప్‌డ్ స్టోరేజీ ప్రాజెక్టుల కేటాయింపు కోసం నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ చేసిన అభ్యర్థనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

# ఏపీ మంత్రులకు ర్యాంకులు... చంద్రబాబు, పవన్, లోకేశ్ స్థానాలు ఎంతో తెలుసా?

అమరావతి

పనితీరు ఆధారంగా ఏపీ మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఫైళ్ల క్లియరెన్స్ ను ప్రధాన ప్రాతిపదికగా తీసుకుని ర్యాంకుల జాబితా రూపొందించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు 6వ స్థానం లభించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 10వ స్థానంలో ఉండగా... విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్ డీ శాఖల మంత్రి నారా లోకేశ్ 8వ స్థానంలో ఉన్నారు. ఈ మినిస్టర్స్ ర్యాంకింగ్స్ లో రాష్ట్ర న్యాయ శాఖ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ తొలి స్థానంలో నిలిచారు. 2వ స్థానంలో కందుల దుర్గేశ్, 3వ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. నాదెండ్ల మనోహర్ 4, డోలా బాలవీరాంజనేయస్వామి 5, సత్యకుమార్ 7, బీసీ జనార్దన్ రెడ్డి 9, సవిత 11, కొల్లు రవీంద్ర 12, గొట్టిపాటి రవికుమార్ 13, నారాయణ, 14 టీజీ భరత్ 15, ఆనం రామనారాయణరెడ్డి 16, అచ్చెన్నాయుడు 17, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 18, గుమ్మిడి సంధ్యారాణి 19, వంగలపూడి అనిత 20, అనగాని సత్యప్రసాద్ 21, నిమ్మల రామానాయుడు 22, కొలుసు పార్థసారథి 23, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో నిలిచారు.

ఇక, ఈ జాబితాలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చివరిస్థానంలో ఉన్నారు.

# ఏపీ క్రీడాకారులకు తీపికబురు - ప్రోత్సాహకాలు ప్రకటించిన ప్రభుత్వం

రాష్ట్ర క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. గత వైఎస్సార్సీపీ హయాంలో 11.68 కోట్ల రూపాయలు క్రీడా ప్రోత్సహకాలు పెండింగ్‌లో పెట్టడంతో 224 మంది క్రీడాకారులు ఇబ్బంది పడ్డారని రవినాయుడు తెలిపారు. క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను రవినాయుడు ఇటీవల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం 189 మంది క్రీడాకారులకు 7.96 కోట్ల రూపాయలు విడుదల చేశారు. క్రీడా ప్రోత్సాహకాలు ఇచ్చిన చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్‌కి రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్వసనీయత ముఖ్యం :జగన్

చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు.

అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళ్లు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు.

లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో రుణాలు-సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

లి12 వరకూ దరఖాస్తుల గడువు పెంపులి

లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేశ్, నందం అబద్ధయ్య, సదాశివం, దేవేంద్రప్ప, కృష్ణంనాయుడు, చిలకలపూడి పాపారావు, సావిత్రి, పీవీజీ కుమార్, మళ్ల సురేంద్ర, కప్పట్రాల సుశీలమ్మ, పాలవలస యశస్వివి, నరిసింహ యాదవ్ సహా పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అమరావతిలో పనులకు అభ్యంతరం లేదన్న కేంద్ర ఎన్నికల సంఘం

మేరకు టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇస్తూ సీఆర్డీఏకి ఈసీ లేఖ రాసింది. ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా సీఆర్డీఏ రాసిన లేఖకు స్పందనగా ఈసీ తాజాగా లేఖ పంపింది.

ఫిబ్రవరి 27న రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కృష్ణా-గుంటూరు, తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేషన్ స్థానాలకు... విజయనగరం-శ్రీకాకుళం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే షెడ్యూల్ కూడా విడుదలైంది.

# మంత్రులు స్లోగా ఉంటే కుదరదు... ఎవరినీ ఉపేక్షించను: సీఎం చంద్రబాబు

ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో మాట్లాడారు. మంత్రుల పనితీరు మెరుగుపడాలని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి 6 నెలలు రాష్ట్రాన్ని చక్కదిద్దుకోవడంపైనే దృష్టి కేంద్రీకరించానని, మంత్రుల పనితీరు గురించి పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. కానీ ఇకపై మంత్రుల పనితీరుపై ఫోకస్ పెడతానని, ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మంత్రులు నిదానంగా ఉంటే కుదరదని, గేర్లు మార్చి ముందుకు వెళ్లాలని అన్నారు. మంత్రుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, మంత్రులు ఆప్కోస్ ద్వారా కాకుండా... శాఖల వారీగా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తీసుకోవచ్చని సూచించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అకస్మాత్తుగా కోళ్లుకు వింత వ్యాధి

నిర్వహించారు. కోళ్ల నుండి రక్త నమూనాలను సేకరించి విజయవాడ, భోపాల్‌లోని పరీక్షా కేంద్రాలకు పంపారు.

గత మూడు వారాల్లో, ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి ప్రాంతంలో తెలియని వైరస్ కారణంగా లక్షకు పైగా కోళ్లు చనిపోయాయి. మరణానికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. అధికారులు ఇది హెచ్ 15ఎన్ వైరస్ అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. టీకాలు లేకపోవడం, సరైన నిర్వహణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. గుడ్లు పెట్టిన నిమిషాల్లోనే కొన్ని కోళ్లు చనిపోయాయని రైతులు తెలిపారు. ఈ వైరస్ ఇతర కోళ్లలో వేగంగా వ్యాపించి, కోళ్ల పెంపకందారులకు పెద్ద నష్టాన్ని కలిగించింది.

ఈ విషయంపై ఏలూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ టి. గోవింద రాజు మాట్లాడుతూ, గత మూడు వారాలలో ఒకే ప్రాంతంలో 35,000 కోళ్లు చనిపోయాయన్నారు. చనిపోయిన కోళ్లను సురక్షితంగా పూడ్చిపెట్టడానికి పశువైద్య అధికారులను వెంటనే పంపించినట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులు కోళ్ల మాంసం తినకూడదని సూచించారు.

# వేడుకగా డైట్ లో "వైబ్రేంట్ డైట్ -2025" వేడుకలు

## ప్రతీ విద్యార్థి హార్డ్ వర్క్,స్మార్ట్ వర్క్ చేస్తే విజయం సాధిస్తారు

### ఐఏఎస్ రోషణి అపరంజి కొరాటి -జాతీయ స్థాయిలో సాంకేతిక రంగాల్లో గొప్ప ఆవిష్కరణలకు డైట్ కళాశాలకు 4వ ర్యాంక్-డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్



అనకాపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజిరెంగ్ అండ్ టెక్నో లజీ (ఆటిమోమౌస్) కళాశాల నందు పద్దెనిమిది వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సదర్భంలో డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో వైబ్రంట్ డైట్ గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోషణి అపరంజి కొరాటి , ఐఏఎస్ జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ , %ూజ్ఞ% , కేంద్ర వాణిజ్య%ఉ% పరిశ్రమలు శాఖ మరియు గౌరవ అతిధి గా. రామ్ పెంటకోట , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , గ్లోబల్ ఐ. టీ . అప్లికేషన్స్, టెన్నికో, నార్త్ విల్లీ, మిచిగాన్, %ఖూూ%. హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్.వైకుంఠ రావు గారు 2024-25 సంవత్సరానికి సంబంధించి కళాశాల జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను , అభివృద్ధి లను వార్షిక నివేదిక ద్వారా వివరించారు. తదుపరి కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ వైబ్రేంట్ డైట్ సంబంధించి అనేక సాంస్కృతిక మరియు క్రీడలు నిర్వహించామని దాని ద్వారా విద్యార్థుల నైపుణ్యం ప్రతిబింబించే విధంగా ఉంటుందని చెప్పారు.జాతీయ స్థాయి లో సాంకేతిక రంగాల్లో గొప్ప ఆవిష్కరణలకు డైట్ కళాశాల కు 4వ స్టార్ ర్యాంకింగ్ సాధించిందన్నారు . ప్రస్తుత సాంకేతిక రంగం లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ %ఉ% మెషీన్ లెర్నింగ్, ముఖ్య పాత్ర వహిస్తుంది , విద్యార్థులు అందరికీ అందుకు సంబంధించిన శిక్షణ ఇస్తున్నాం అని, దాని ఆధారంగా విద్యార్థులు పరిశోధన విభాగం లో పరిశోధన పత్రిక లను , బుక్ చాప్టర్స్ ని ప్రచురిస్తున్నారని విద్యార్థులకి అభినందన తెలియ చేశారు.గౌరవ అతిథి అయిన శ్రీ రామ్ పెంతకోట మాట్లాడుతూ "విద్యార్థుల తలచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని" ప్రస్తుత కాలంలో లో ప్రాబ్లెమ్ సాల్వింగ్, లాజికల్ థింకింగ్ , క్రమశిక్షణ మరియు కష్టపడే తత్వం ఉండాలని తెలియచేశారు .ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషీన్ లెర్నింగ్ ప్రాముఖ్యత దానికి సంబందించిన ఉద్యోగ అవకాశాలు దేశ , విదేశ లో ఉన్నాయని , విద్యార్థులు అందరూ ఆ అవకాశాలను అందిపుంచుకోవలని తెలియచేశారు.అనంతరం కార్యక్రమ%శీ% కు ముఖ్య అతిధి అయిన రోషిని అపరంజి కోరాటి మాట్లాడుతూ విధ్యాభ్యాసం మరియు ఉద్యోగ అవకాశాలు ను ఉపయోగించుకోవాలని తెలియచేశారు.ఆమె కూడా ఒక సాధారణ మధ్య తరగతి నుంచి ఎంతో కష్టాలని ఎదుర్కొని ఐ ఎ యస్ సాధించారన్నారు. తన లాగే విద్యార్థిని లు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని " %ఖుఅఎ ఎఱస్త - షశీతీని ష్టుతీస%" అనే సంకల్పం ప్రతి ఒక్క విద్యార్థి కి ఉండాలని సూచించారు. తదుపరి కళాశాల కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుంటున్నారని మేనేజ్మెంట్ వారికి ముఖ్య అతిధి అభినందనలు తెలియ చేశారు.చివరిగా ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులకి మరియు అకడమిక్ ట్టాపర్స్, వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు.

# విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ కి దేహశుద్ధి- పోలీసులకు అప్పగింత

బుచ్చయ్యపేట **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





వడ్డాదిలోని ఎన్టిఎస్ ప్రైవేట్ స్కూల్లో కీచక గురువు నిచత్వం బయట పడింది .విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసిన ఘటన గురువారం వడ్డాదిలో చోటుచేసుకుంది. స్థానిక ఎన్టీఎస్ ప్రైవేట్ స్కూల్లో ముకుందపురం గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పట్ల మ్యాథ్స్ టీచర్ గంగా ప్రసాద్ బుధవారం సాయంత్రం ట్యూషన్ టైంలో అసభ్యంగా ప్రవర్తించాడు.ఈ ఘటనతో బాలిక భయోందోళన చెందింది.సిబ్బంది బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు ఇంటికి తీసుకువెళ్లారు.బాలిక ఏడ్చుకుంటూ ఆందోళనతో తల్లిదండ్రులకు సంబంధిత వివరాలు తెలిపింది. దీంతో తల్లిదండ్రులు,ముకుందపురం గ్రామస్తులు గురువారం స్కూల్ కి వచ్చి అందరి సమక్షంలో ఆ ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. సమాచారం తెలియడంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఉపాధ్యాయుడిని స్టేషన్ కి తరలించారు.ఈ టీచర్ బుచ్చియ్యపేట మండలంలోని వడ్డాది ఎన్టిఎస్ తోపాటు పిఎంఎన్ మోడల్ స్కూలు, బుచ్చయ్య పేట లో జాజిమొగ్గల హైస్కూల్లో కూడా పనిచేస్తున్నట్లు తెలిసింది. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ని కఠినంగా శిక్షించాలని బాలిక కుటుంబ సభ్యులు, ఎన్టిఎస్ స్కూల్ కరస్పాండెంట్ రామరాజు, ప్రజాసంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తమ స్కూల్లో ఇప్పుడు ఇటువంటి సంఘటనలు జరగలేదని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని స్కూల్ కరస్పాండెంట్ రామరాజు స్పష్టం చేశారు. ఎం ఈ ఓ బొంజి బాబు కాశి విశ్వేశ్వరరావు డి ఈ ఓ వెంకట లక్ష్మమ్మ సి ఐ కోటేశ్వరరావు ఎస్సై శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# ధర్మకర్తగా నేనే వస్తా... ఆలయం అభివృద్ధి చేస్తా

## పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు



బుచ్చయ్యపేట **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

వచ్చే ఏడాది ఉత్సవాల నాటికి వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా తానే వస్తానని పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు అన్నారు.గురువారం ఆయన బంగారు మెట్టలో విలేకరులతో మాట్లాడారు. తమ కుటుంబ సభ్యుడైన ప్రస్తుత చైర్మన్ దొండా కన్నబాబు ఉత్సవాల నిర్వహణలో విఫలమయ్యారన్నారు. తన సోదరుడిపై వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. కేవలం ఆలయం అభివృద్ధి చెందాలని ఉద్దేశం అన్నారు. తన తండ్రి దొండా వెంకటరమణ, వారి తండ్రి శ్రీరామ్మూర్తి, వారి సోదరుడు దొరబాబుల హయాంలో వడ్డాది వెంకన్న ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయన్నారు. వంశపారంపర్య ధర్మకర్తగా పనిచేసే అవకాశం హక్కు తనకు కూడా ఉందన్నారు.వచ్చే ఏడాది ఉత్సవాలనాటికి ధర్మకర్తగా తన పేరిట ప్రభుత్వం నుండి ఉత్తర్వులు తెచ్చుకుంటానన్నారు.దమ్ముంటే అడ్డుకోవాలని కన్నబాబుకి సవాల్ విసిరారు. అదేవిధంగా ఆలయంలో జరిగే అక్రమాలపై రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.దొండా కన్నబాబు తమ జనసేన పార్టీలో చేరడం వలన పార్టీకి ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. గోవడ సొగసు చైర్మన్ గా చేసిన దొండా కన్నబాబు ఎంపీటీసీగా ఓడిపోయారని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తు చేశారు ఆయనకు నిజంగా సత్తా ఉంటే వారి కుమారులను రాజకీయాలలోకి తీసుకొచ్చి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించుకోవాలన్నారు. వారి కుమారులు రాజకీయాల్లోకి వస్తే తాము స్వాగతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కుబిరెడ్డి వెంకట్రావు వీర్ల సురేష పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు




మాడుగుల**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాల పాలై మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామానికి చెందిన పెద్దింటి రాంబాబు(58) అదే గ్రామంలో లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్నాడు. తన సొంత అవసరాల నిమిత్తం వయా మాడుగుల మీదగా గాజువాక గురువారం పయనమయ్యాడు.ఈ సందర్భంగా మాడుగుల హైస్కూల్ కాలనీ వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న మరో మోటార్ బైక్ అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది.దీంతో తుళ్ళి రోడ్డు మీద పడిన రాంబాబు తీవ్ర గాయాల పాలవ్వగా స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుడు కే.సంతోష్ కుమార్ ప్రధమ చికిస్థానంతరం గాయాల పాలైన వ్యక్తికి వాంతులు అవుతుండడంతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించామని సంతోష్ కుమార్ తెలిపారు.అయితే రోడ్డు ప్రమాదానికి గురిచేసిన మరో మోటార్ బైకు తోలుతున్న వ్యక్తి 18 ఏళ్లు నిండని యువకుడని స్థానికులు తెలుపుతున్నారు. 18 ఏళ్లు నిండని యువకులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని పరిసర ప్రాంతాల వారు కోరుతున్నారు.

# జీతం అందక జీవనం భారమైంది.. సబ్ రిజిస్టర్ కార్యాలయం

**ఎదుట సీనియర్ అసిస్టెంట్ నిరసన**

**ఏడాదిగా వేతనం ఇవ్వడం లేదు-కుటుంబాన్ని ఏ విధంగా పోషించుకోవాలి**

**తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన సముద్రం**

మాడుగుల **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఏడాది కాలంగా తనకు జీతం అంధక నానా అవస్థలు పడుతూ, కుటుంబ పోషణ భారమైందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మాడుగుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మైలపిల్లి సముద్రం బుధవారం కార్యాలయం ఎదుట బైఠాయించారు.ఈ సందర్భంగా సముద్రం మాట్లాడుతూ ఏడాదిగా జీతం రాకపోవడంతో కుటుంబాన్ని నెట్టుకు రావడం కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆరోగ్యం బాగోలేని పరిస్థితుల్లో ఆస్పత్రికి ఖర్చులు కూడా నాన అవస్థలు పడిన పరిస్థితులు ఉన్నాయంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాను పదవీ విరమణకు దగ్గరగా ఉన్నప్పటికీ కూడా కావాలనే సబ్ రిజిస్ట్రార్ జీతం అవ్వకుండా సిఎఫ్ఎంఎస్ పోర్టల్ లో తన పేరు తప్పించారని ఆరోపించారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పదవీ విరమణకు దగ్గర్లో ఉన్న తనకు అందాల్సిన వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. తనకు కావాలనే జీతం ఏడాదికాలంగా నిలిపివేసిన సబ్ రిజిస్టార్ పై శాఖపరమైన చర్యలు తీసుకునే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది ఇలా ఉంటే ప్రస్తుతం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని కూడా ఇబ్బందుల గురిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయని పలువురు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక దస్తా లేఖర్లను అడ్డుపెట్టుకొని కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారి దగ్గర నుండి అక్రమ వసూళ్లకు కూడా పాల్పడుతున్న పరిస్థితులు ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై సబ్ రిజిస్టర్ పురుషోత్తం వివరణ కోరగా.. సీనియర్ అసిస్టెంట్ సముద్రం జీతం నిలుపుదల విషయంలో తనకు ఎలాంటి ప్రమేయం లేదని బదులిచ్చారు. 2024 జనవరి 27 నుంచి ఏప్రిల్ 23 వరకు తన ఆరోగ్య పరిస్థితులు బాగోక బెడ్ రెస్ట్ లో ఉన్నానని, ఆ నాలుగు నెలలు ప్రస్తుత సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న మైలపిల్లి సముద్రమే ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా వ్యవహరించారన్నారు. ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా ఉన్న సమయంలోనే సిఎఫ్ఎంఎస్ పోర్టల్ లో ఫిబ్రవరి నెలలోనే సీనియర్ అసిస్టెంట్ సముద్రం పేరు తప్పిపోయిందని అన్నారు. తన జీతం విషయంలో ఇప్పటికే జిల్లా అధికార యంత్రంగం తో మాట్లాడటం జరిగిందని బదులిచ్చారు.

# ఎర్రగుడి దిన్నె గ్రామంలోలేగదూడల ప్రదర్శన

రుద్రవరం. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మండలం లోనియర్రగుడిదీన్నే గ్రామాల్లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా లేగా దూడల ప్రదర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్,గోవింద








నాయక్ ప్రారంభించారు. కర్నూల్ జిల్లా పశిగణనా అభివృద్ధి సంస్థ ఉపసంచలకులు డాక్టర్,కె రాజశేఖర్ ఆళ్లగడ్డ ఉపసంచాలకులు డాక్టర్ డివిరమణయ్య చాగలమర్రి, ఆళ్లగడ్డ,రుద్రవరం సహాయ సంచాలకులు డాక్టర్ వరప్రసాద్ డాక్టర్ కొండరెడ్డి, డాక్టర్ డాక్టర్,గిడ్డయ, పశువైద్యాధికారులు మనోరంజాన్ ప్రతాప్, చంద్ర మోహన్, బాలాజీ నాయక్,శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి కార్యక్రమానికి హాజరయ్యారు. లేగ దూడలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు,పోషణ వాటిలో వచ్చే వ్యాధుల గురించి రైతులకు సలహాలు ఇవ్వడం జరిగింది .ఆరోగ్యంగా ఉన్న దూడల యాజమాన్యాలకు బహుమతులు వాటి పెరుగుదలకు కావాల్సిన మందులు సరఫరా చేశారు. సమావేశంలో45 దూడల రైతులుప్రాంతీయ పశువైద్యశాల పరిధిలో ఏ హెచ్ ఏ లు,గోపాలమిత్రలు ,1962 సిబ్బంది పాల్గొన్నారు.

# పారువేట ఉత్సవ పల్లకికి భూమా పూజలు...





ఆళ్లగడ్డ **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ఆళ్లగడ్డ పట్టణంలో జరుగుతున్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారవేత ఉత్సవాలలో భాగంగా గురువారం మధ్యాహ్నం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసం వద్దకు చేరుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట పల్లకికి భూమా కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి, సీనియర్ నాయకుడు భార్గవరామ్ వారి కుటుంబ సభ్యులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. అనంతరం భూమా కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కైంకర్యం నిర్వహించారు.

# సాయిబాబా మందిరంకు విరాళం అందించిన కోట్లవారిపల్లె పౌడర్ ఫ్యాక్టరీ అసోసియేషన్ ఓనర్స్.



డోన్ **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

కోట్లవారిపల్లె లోని పౌడర్ ఫ్యాక్టరీ అసోసియేషన్ ఓనర్స్ డోన్ పట్టణంలోని నూతన నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా మందిరంకు విరాళం రూ.115116/- సాయిబాబా కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు , కందుకూరు పార్థసారథి , కొండా సురేష్ , అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి , శ్రీరాములు విరాళం ఇచ్చిన పౌడర్ ఫ్యాక్టరీ అసోసియేషన్ వారు: చంద్రశేఖర్ రెడ్డి,చల్లా సుబ్బారెడ్డి,మిట్టా రవి, చెన్నయ్య , రఘు, ధర్మవరం రఘు, అనుముల సుబ్బారెడ్డి ,అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నుండి రాష్ట్రంలో పి-4 విధానం అమలుకు చర్యలు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్

## ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియ పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



రాష్ట్రంలో వచ్చే ఉగాది నుండి పి-4 (పబ్లిక్-ప్రవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్) విధానం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. గురువారం అమరావతి నుండి పి-4 విధానంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,డిఆర్ఓ రాము నాయక్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు

లిఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి-4 విధానాన్నిఅమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న పది శాతం మంది పేదరికంలో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నదే పి-4 విధానం ముఖ్య ఆశయమని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విధి విధానాల రూపకల్పనకు ప్రజల నుండి సూచనలు,సలహాలు స్వీకరించడంతో పాటు దీనికోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను కూడా రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడలు అధికారిగా నియమించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు(%జదీూ%) ఏర్పాటుకు వెంటనే స్థలాలు గుర్తించాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సున్నా పేదరికం- పి4 విధానం, నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్రణాళికల తయారీ కోసం నోడల్ అధికారులను నియమించాలని సిపిఓ ను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియ అధిక స్థాయిలో పెండింగ్ ఉందని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు సర్వేని వేగవంతం చేయాలన్నారు. ప్రగతి కనపరచని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈకి సంబంధించి 650 మంది ఇంకా లాగిన్ కాలేదని సంబంధిత సిబ్బందికి కూడా షోకాజ్ నోటీసులను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంప్లాయిస్ హౌస్ హెూల్డ్ డేటా పూర్తి చేయడంలో వెనుకబడిన సిబ్బందిని వెంటనే నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి) ప్లాంట్ల ఏర్పాటు కోసం భూములను గుర్తించాలని ఆర్డీఓలను సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్, డీఈవో జనార్దన్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి, డిపిఓ జమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నిన్న కొడుకు... నేడు తండ్రి

## రోజు వ్యవధి వ్యవధిలో ఇద్దరు మృతి

## విషాదంలో ముల్లా వారి వీధి



చాగలమర్రి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

చాగలమర్రి పట్టణంలోని ముల్లా వారి వీధి లో రోజు వ్యవధిలో ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో ఆ కాలనీలో విషాదఛా యలు అలుముకున్నాయి. స్థానిక ముల్లా వారి కాలనీకి చెందిన జహంగీర్, ముల్లా రబ్బానీలు తండ్రీ కొడుకులు. కొడుకు రబ్బాని గుండే పోటుతొ బుధవా బుధవారం మృతి చెందాడు. దింతో మానసిక వేదనకు గురైన తండ్రి జహంగీర్ గురువా గురువారం మరణిం మరణించాడు. దీంతో ఆ కుటుంబం లో తీవ్ర విషాద ఛాయలు అలుము కొన్నా యి. ముల్లా రబ్బాని ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి కుమారుడు కుమార్తె ఉన్నారు. తం తండ్రీ జహంగ జహంగీర్ గ్రామపంచాయతీ గేట్లను వసూలు చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఆ కుటుంబంలో తండ్రి కొడుకులు మరణించడంతో పెద్దదిక్కును కోల్పోయి తీవ్ర విషయాదాన్ని నింపాయి. ముందు రోజు కొడుకు మరుసటి రోజు తండ్రి మరణించడంతో కుటుంబ సభ్యులతో పాటు పలువురు కన్నీటి పర్వతం అయ్యారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మె ఎమ్మెల్యే





చాగలమర్రి, **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మండలంలో పలువురు వైసీపీ నేతలు మరణించడంతో ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు బిజేంద్రారెడ్డి శుక్రవారం వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పెద్ద నాగన్న. శెట్టి వీడు గ్రామానికి చెందిన ఓబులేసు. చాగలమర్రి పట్టణానికి చెందిన బడి గింజల పద్మ. హితేంద్ర భార్య మరణించారు. వీరి కుటుంబాలను కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన కుటుంబాల కు అండగా ఉంటామని తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో మండల కన్వీనర్. కుమార్ రెడ్డి. జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి ఎంపిటిసి పత్తి నారాయణ.చక్రం బిడి అధినేత ముళ్ళ షబ్బీర్ హమ్మద్. మండల ఉపాధ్యక్షుడు ముల్లారఫీ. బడి గింజల దామోదర్. నాయబ్. బడి గింజల రఘురాం.పెద్ద దస్తగిరి.లక్ష్మి రెడ్డి. షబ్బీర్ ఖురానుద్దీన్ పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ఢిల్లీ పీఠం బిజెపిదే

చాగలమర్రి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఢిల్లీలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టనుందని మెజారిటీ ఎగ్జిట్ ఫారెల్స్ అంచనాలు కూడా బిజెపి పార్టీకి అనుకూలంగా వచ్చాయని

కావున ఢిల్లీ పీఠం బిజెపి పార్టీకే దక్కుతుందని చాగలమరి మండల బిజెపి నాయకుడు పొన్నంపల్లి చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ఇచ్చిన హామీలు ప్రజలకు నచ్చి ఢిల్లీ ప్రజలు బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని

దీనికి ఆధారాలు ఎగ్జిట్ ఫోల్స్, సర్వేలు అంచనాలే అని మండల బిజెపి అధ్యక్షులు పొన్నంపల్లి చంద్రమౌళి వెల్లడించడం జరిగింది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులను గెలుపిద్దాం

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరాన్ని అఖండ మెజార్టీతో గెలుపించాలని ఆలమూరు మండల ఎన్డీఏ ఓటమి నాయకులు పిలుపునిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా మండల కేంద్రమైన ఆలమూరులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలమూరులో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి తమ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ఎందరో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని



అన్నారు. మేధావి వర్గమైన గ్రాడ్యుయేట్‌లు అందరూ రాజశేఖరానికి మద్దతు తెలపాలని అన్నారు. రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2023లో టీడీపీ గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేశాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు నీరు సకాలంలో అందించడమే ధ్యేయం

## గండి పూడ్చివేత పనుల్లో నిమగ్నమైన చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఆలమూరు మండలంలోని జొన్నాడ వైపు ప్రవహించే నెంబర్ వన్ కాలువకు గండి పడితే ఆ విషయం రైతులు సహకారంతో గండి పూడ్చే పనిలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఆలమూరు మండలం చింతలూరు



నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆదేశానుసారం రైతులకు ప్రతి పొలానికి నీరు అందే విధంగా చేయాలని, రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. కూటమి నాయకులుగా కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బండారు సత్యానందరావు సహకారం మరింతగా ఉండాలని కోరుకున్నారు. రైతులు నీరు అందకపోతే సమాచారం అందించిన వెంటనే రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న వ్యక్తి చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ అని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇటీవల కాలంలో ఒక సమస్యను ఆయన వద్దకు తీసుకువెళ్లగా ఆయన వెంటనే ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. మూలస్థానం అగ్రహారం పెద్ద కాలువలో, ఎస్సీ కాలనీ ఏరియాలో గత కొంతకాలంగా పెద్ద చెట్టు పడిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అని గ్రహించి, తన సొంత ఖర్చులతో ఆ కాలువలోని పడిపోయిన చెట్టును తొలగించారు. కూటమి ప్రభుత్వం నాయకత్వం ఎంత గొప్పగా ఉందని, రైతులు, ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# టిప్-లైన్ కేసుల పట్ల అవగాహన

## సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ గురించి వివరిస్తూ మహిళా రక్షక్

కాకినాడ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

కాకినాడ మహిళా పోలీసు స్టేషన్ కు అనుబంధంగా పనిచేస్తున్న మహిళా రక్షక్ పోలీసు బృందం సర్పవరం వద్ద ఉన్న జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు ఉన్న 600 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎవర్నెస్ ప్రోగ్రాం చేయ్యడం జరిగింది . ఈ ప్రోగ్రాం నందు పాల్గొన్న హై స్కూలు అమ్మాయిలకు , అబ్బాయిలకు మహిళా రక్షక్ గురించి వివరిస్తూ, సైబర్ క్రైమ్ గురించి తెలియపరుస్తూ, టిప్-లైన్ కేసుల పట్ల అవగాహన కల్పిస్తూ, సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ గురించి వివరిస్తూ, విద్యార్థులకు తమ కెరీర్ పట్ల ఉండవలసిన బాధ్యతను తెలియపరుస్తూ వారికి ఎవర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది .



ప్రోగ్రాం అనంతరం ఎమర్జెన్సీ నెంబర్లు అయిన 112 ,1930 % డ% 9494933233 ఇచ్చి ఏమైనా ఇబ్బందికర పరిస్థితులు ఉన్న , ఎవరైనా వేధింపులకు గురవుతున్నా పైన పేర్కొన్ననెంబర్లకు తెలియపరచవలసిందిగా ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్లు ఇవ్వడం జరిగింది

# విద్యార్థులకు అవగాహన సదస్సు

కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు గవర్నమెంట్ హై స్కూల్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు . విద్యార్థి దశలో నే అధ్యయన నైపుణ్యాలు ను పెంచుకోవాలని విద్యార్థులకు ఎంఈఓ రాంబాబు తెలిపారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరూ రాబోయే 10 తరగతి పరీక్షలు లను బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలి అని తెలిపారు.పరిక్షలు గురించి భయపడకుండా ధైర్యంగా రాయలి అని ,విద్యార్థి దశ నుంచే అందరూ మంచి లక్ష్యం ఏర్పరచు కోని , మంచి స్థాయికి వెళ్లాలని చెడు అలవాటులు అలవర్చు కోకుండా తల్లిదండ్రులు కు మరియు ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలని చెప్పడం




జరిగింది. పాజిటివ్ హెల్త్ కేర్ సెంటర్ నుంచి ప్రముఖ సైకాలాజిస్ట్ శ్రీ బి ఉమా మహేశ్వర రావు , స్టీల్ సిటీ లయన్స్ క్లబ్ నుంచి ప్రెసిడెంట్ లయన్ పి కే ఎం లక్ష్మి గౌతమ్, సుమ మరియూ నర్సీపట్నం యూత్ హాస్టల్ సభ్యులు మన స్కూల్ ఓల్డ్ స్టూడెంట్ పి సత్యనందం పి. సత్యనారాయణ లు పిల్లలు మానసిక వికాసం, నడత, పరీక్షలు సంశిద్ధత వంటి విషయాల పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొనటం జరిగింది.

# వసతి గృహాలు తనిఖీ చేసిన.. జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ శోభారాణి

## గోకవరం బాలుర వసతి గృహం మరామ్మత్తులకు 17లక్షలు మంజూరు

గోకవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలంలోని గోకవరం బాలుర వసతి గృహాన్ని, కొత్తపల్లిలోని బాలికల వసతి గృహాన్ని తూర్పుగోదావరి జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి అకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో మెనూ, ఇతర ఇబ్బందులు గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గోకవరం వసతి గృహంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 37 సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలు ఉన్నాయన్నారు. వీటిలో 24 భవనాలకు వివిధ రిపేర్లు నిమిత్తం రూ. 3.78 కోట్లు నిధులు మంజూరయ్యాయని, కానీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రస్తుతం పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. అలాగే ఆరు వసతి గృహాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఒక్కొక్క భవనం రూ. 3 కోట్లు పిఎమ్‌జిఏవై నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. గోకవరం వసతి గృహం మరామ్మత్తుల కోసం రూ. 17.05 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు.



వీటిలో రూ. 8.35 లక్షలతో భవనంలో మైనర్ రిపేర్లు, రూ. 8.70 లక్షలతో భవనం శ్లాబు మరామ్మత్తులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆమె వెంట ఎఎస్‌డబ్ల్యూ ఎమ్.సందీప్, వార్డెన్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి

## కొత్తపల్లి అమ్మమ్మ ఇంటికి వచ్చి అనంతలోకాలకు

గోకవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి చెందిన విషాధ సంఘటన గోకవరం మండలం కొత్తపల్లిలో గురువారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం అన్నవరం సమీపంలోని బెండపూకి చెందిన బూసాల సతీష్(17) గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం కొత్తపల్లిలో అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం సమయంలో



స్నేహితుడితో కలిసి బైక్‌పై జగ్గంపేట వైపు వెళుతుండగా కొత్తపల్లి శివారున ఆదర్శ ఫార్మశీ కళాశాల సమీపంలో భారీ మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిని సతీష్‌ని గోకవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో అతని స్నేహితుడు స్వల్పగాయాలతో బటయపడ్డాడు. నాలుగు రోజుల పాటు ఎంతో సరదాగా గడిపిన మనవడు ప్రమాదంలో మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు బోరున విలపించడం చూపరులను కలచివేసింది. సంఘటనపై ఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# తీవ్ర ట్రాఫిక్ సమస్యలు..

కాకినాడ జిల్లా...( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

పెరుగుతున్న ట్రాఫిక్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ ను నియంత్రించేందుకు పోలీసులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఇబ్బడి ముబ్బడిగా రోడ్డుకి ఇరువైపులా ఫ్లెక్సీలు, ఆర్చ్




లు ట్రాఫిక్ కు అంతరాయం కలిగే విధంగా ఉండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి రోడ్డుపై ఫ్లెక్సీలు కట్టాలన్నా, రోడ్డు మధ్యలో ఆర్చ్ ఏర్పాటు చేయాలన్నా స్థానిక సంస్థలు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే అనుమతులు లేకుండా వెలుస్తున్నటువంటి ఫ్లెక్సీలు ట్రాఫిక్ అంతరాయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ని అఖండ మెజారిటీ తో గెలిపించాలి

## కాకినాడ రూరల్ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ , కుడిపూడి సత్తిబాబు

కాకినాడ రూరల్ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

కాకినాడ రూరల్ మండలం తూరంగి పగడాల పేట, బొడ్డు చెరువు ప్రాంతాలలో గల జిల్లా పరిషత్ స్కూల్స్ లో ఉన్న టీచర్స్, ఇతర నాన్ టీచింగ్ స్టాఫ్ ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారికి తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కాకినాడ



రూరల్ ఎన్నికల పరిశీలకులు శ్రీ సుధాకర్ గారు, శ్రీ కుడిపూడి సత్తిబాబు గారు, టీడీపీ కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబీ గారు, సీనియర్ నాయకులు నురుకుర్తి వెంకటేశ్వర రావు గారు ఇతర కూటమి నాయకులు మరియు స్థానిక కూటమి నాయకుల తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ గారు.

# 12న జరిగే మన్యం బంద్ కు ఆదివాసీ ఉద్యోగ సంఘాల మద్దత్తు

## ఉద్యోగ జేఏసీ జిల్లా నాయకులు సోడే.నారాయణ

చింతూరు, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

చింతూరు జేసీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఎప్పటికే మాకు మా ప్రాంతానికి జీవనదారమైన జీవో నెంబర్ మూడును కొట్టేసి ఈ ఏజెన్సీ కి మమ్మల్ని సగం దూరం చేశారు.ఇప్పుడు టూరిజం పారిశ్రామికవేత్తల సమావేశంలో షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టీలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేరని ఎస్టీలను కించపరుస్తూ, 1/70 భూ బాదలయింపు నిషేధ చట్టన్ని సవరణ చేయడానికి ఉన్నా అవకాశాలను అధ్యయనం చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలెక్టర్లకు సూచించడాన్ని ఏ విధంగా పరిగణలోకి తీసుకవాలని,ఈ విషయమై నిరసిస్తూ ఈనెల 12వ తారీఖున రాష్ట్రవ్యాప్త మన్యం బందుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపునిచ్చింది, ఆ బంద్ కు మా ఆదివాసీ ఉద్యోగ సంఘం ఈ సందర్బంగా మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు.




1/70 చట్టం అసెంబ్లీ పరిధిలోది కాదని రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు పేరా 5 (2) ప్రకారం టి ఏ సి తో కూడిన గవర్నర్ గారి ద్వారా చట్టం చేయబడింది.అసెంబ్లీ ఏర్పడి సుమారు 7 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేయకపోవడం రాజ్యాంగాన్ని అవమానపరచుటమేనని అన్నారు.

ఆదివాసుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానాలోకి మళ్లించిన విషయాన్ని దాచిపెట్టి ఏజెన్సీ ప్రాంతల అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుపడుతుందని అనడం హాశ్యస్పదంగా ఉందని,స్పీకర్ తన పరిధిలో లేని అంశాన్ని అవహేళన చేసి మాట్లాడినందుకు ఆదివాసీలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు

నిజంగానే ప్రభుత్వానికి ఆదివాసుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఒక్కొక్క ఐటీడీఏకు 500 కోట్లు నిధులు కేటాయించి ఆదివాసులను పారిశ్రామికవేత్తలుగా తీర్చేదిద్దాలని,ఏజెన్సీ ప్రాంతం నుంచి లెటర్ రైట్,గ్రానైట్ వంటి ఖనిజ సంపద అక్రమంగా తరలించుకు పోతూ,కనీసం డిస్ట్రిక్ట్ మినరల్ డెవలప్మెంట్ ఫండ్ కూడా ఏజెన్సీకి ఇవ్వడం లేదని,షెడ్యూల్ ప్రాంతం భూ బదులాయింపు చట్టం గురించి అవగాహన లేని అయ్యన్న చెప్పటం ఆయన తెలివి తక్కువ తనానికి నిదర్శనంమని అన్నారు.ఆయ్యన్న స్పీకర్ మరియు ఎమ్మెల్యే పదవికి అనర్హుడని వెంటనే అతనిని సస్పెండ్ చెయ్యాలని హెచ్చరించారు.

ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల తరుపున కోర్టు బలమైన వాదనలు వినిపించకపోవడం వలన జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, రాజ్యాంగ పదవిలో ఉంటూ రాజ్యాంగం గురించి, ఐదవ షెడ్యూల్ గురించి తెలియని వ్యక్తులకు శిక్షణ అవసరం ఎంతైనా ఉందని ఆదివాసి పెద్దలుగా తెలియజేస్తున్నామని అన్నారు

12 న జరిగే ఈ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు అన్ని ఉద్యోగ సంఘాలు తమ మద్దతు తెలియజేయాలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు సోడే.బాలకృష్ణ,వీరభద్రం,జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న తంటికొండ వెంకన్నబ్రహ్మోత్సవాలు

గోకవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



తంటికొండ గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 65వ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నాలుగవ రోజు స్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచామృతం మండపారాధన స్వయంభు పాదానికు అభిషేకాలు నిర్వహించారు. గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు . అనంతరం శ్రీలక్ష్మీ నరసింహ సహిత మహా సుదర్శన హెూమం విశేష హెూమం దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర సువర్ణ తులసి దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు . బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులకు పాల్గొన్నారు.

# 9న ఆత్మకూరుకు ఐదుగురు మంత్రులు రాక

- ఖరారైన మంత్రుల పర్యటన

మంత్రి ఆనం ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

హాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, సవిత, బిసి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఆత్మకూరు పట్టణంలో ఈనెల 9న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రుల పర్యటన ఖరారైంది.

రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనములశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈనెల 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారు.

9వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో శ్రీ సీతారాములు స్వామివారి ఆలయానికి భూమిపూజ, ఉదయం 10.30 గంటలకు పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి శంకుస్థాపన, 11 గంటలకు ఆర్అండ్‌బి అతిథిగృహం ప్రారంభోత్సవం, 11.30 గంటలకు నూతన బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రులు, ఎంపీ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు బిసి ఆర్ఎస్ బాలికల పాఠశాలలో పాత్రికేయుల సమావేశం అనంతరం పాఠశాలల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. ఈ కార్యక్రమాలకు ఆయాశాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

# ఈ నెల 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

## సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## నులిపురుగులతో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుంది

## చిన్నారులు, కిశోర బాలల్లో మానసిక వికాసంపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా,



జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10వ తేదీన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, వివిధ శాఖల అధికారులు సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రతో కలిసి ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల జిల్లాస్థాయి అధికారులతో నేరుగా, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నులి పురుగులు ఉన్న పిల్లలు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుందని.. ఎక్కువగా అలసిపోతారని, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటివాటితో పాటు బరువు తగ్గుతుందన్నారు. వివిధ శారీరక సమస్యలతో పాటు మానసిక వికాసం కూడా మందగిస్తుందని వివరించారు. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యల బారినపడకుండా చూడొచ్చన్నారు. ఈ నెల 10న 1-19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని.. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి, తమ పిల్లలు మాత్రలు తీసుకునేలా చూడాలన్నారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర (200 మి.గ్రా.), ఆపైన 19 ఏళ్ల వయసు వరకు ఒక మాత్ర (400 మి.గ్రా.) ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. అల్బెండజోల్ సురక్షితమైన మాత్ర అని.. దానిని బాగా చప్పరించి, శుభ్రమైన తాగునీటితో కలిపి మింగాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 10న మాత్రలు తీసుకోకుండా మిగిలిపోయిన వారికి ఫిబ్రవరి 17వ తేదీన మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యాసంస్థల్లో గోడపత్రికల ద్వారా నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించి.. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేసేందుకు కృషిచేయాలన్నారు. మాత్రలు ఎలా వేయాలనే దానిపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థల్లోనూ కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. మాత్రల పంపిణీ అనంతరం చేతుల శుభ్రతపై చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. చేతులను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యం పరంగా చేకూరే ప్రయోజనాలను వివరించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జెడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, డీసీహెచ్ఎస్ బీసీకే నాయక్, డీపీవో పి.లావణ్య కుమారి, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అధికారి, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ డా. మాధవి నాయుడుతో పాటు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యుటేషన్లు పరిష్కరించాల్సిందే

## రీసర్వే రెవెన్యూ సదస్సులు, మీ సేవా పోర్టల్ ద్వారా వచ్చే మ్యుటేషన్లను నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలి- కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

పార్వతీపురం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




రీసర్వే రెవెన్యూ సదస్సులు, మీ సేవా పోర్టల్ ద్వారా వచ్చే మ్యుటేషన్లను నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాల్సిందేనని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తహసీల్దార్లకు ఆదేశించారు. 30 రోజులు దాటి ఒక్కరోజు ఆలస్యమైన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం కలెక్టర్ తన కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. దీనిపై సంబంధిత సబ్ కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. 'రీసర్వే, రెవెన్యూ గ్రామసభల్లో అనేక ఫిర్యాదులు వచ్చాయి. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున ఈలోగా 1బీని భూ యజమానులకు అందించాలి. తద్వారా ప్రభుత్వం అందించే ఆర్థికసాయంతో పాటు రుణాలు తీసుకునేందుకు ఇతరత్రా వాటికి రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. రెవెన్యూ సదస్సుల్లో అధికంగా భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. అడంగల్, మ్యుటేషన్, 1బీ తదితర వాటిపై గ్రామ రెవెన్యూ అధికారులకు, సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సరైన పరిష్కార మార్గాలను వివరించాలి.'అని సబ్ కలెక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, భూసర్వే, ల్యాండ్ రికార్డుల అధికారి, మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కు ఎంపికైన శ్రీ ఆదిత్య విద్యార్థిని

## విద్యార్థినికి అభినందనలు తెలియజేసిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి



భీమవరం( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

భీమవరం శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల బీఎస్సీ-ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పొలనాటి అనూష కు రిలయన్స్ ఫౌండేషన్ వారు అందించే స్కాలర్షిప్ కు ఎంపిక కావడం పట్ల కళాశాల డైరెక్టర్ ఎం శ్రీనివాస్ అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ .అనురాధ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రిలయన్స్ ఫౌండేషన్ వారు మెరిట్నీ ప్రామాణికంగా తీసుకుని వారి ఫౌండేషన్ ద్వారా చదువులో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇంటర్మీడియట్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసి అనంతరం రిలయన్స్ ఫౌండేషన్ వారికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి డిగ్రీ చదువు కొరకు 1,50,000 నగదు స్కాలర్షిప్ రూపంలో అందజేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అందులో భాగంగానే మా కళాశాలలో చదువుతున్న అనూష రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం జరిగిందని ఆమె అన్నారు. అనూష కు కళాశాల తరఫున అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు.రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కు ఎంపికైన అనూష కు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు ప్లేస్మెంట్ ఆఫీసర్ బ్రహ్మం కళాశాల ఏ వో .జయకుమార్ కళాశాల అధ్యాపక సిబ్బంది ఆఫీస్ సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఆర్టీసీ బస్సులు రాకపోకలకు స్థల పరిశీలన....

## నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ...

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



విశాఖపట్నం,పాడేరు, అనకాపల్లి నుంచి వచ్చే బస్సులన్నీ మాడుగుల మీదుగా వెళ్లేందుకు వీలు కల్పించాలని జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రొబ్బ మహేష్ గతంలో కలెక్టరేట్లో వినతి పత్రం అందించారు. ఈ మేరకు బుధవారం నర్సీపట్నం ఆర్డిఓ వివి.రమణ స్థానిక అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.డిగ్రీ, జూనియర్ కళాశాల పక్కనుండి రోడ్డు ఏర్పాటుకు మాడుగుల ప్రజలు యువత విజ్ఞప్తి మేరకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అయితే డిగ్రీ కళాశాలకు ఐదు ఎకరాల స్థలం ఉండాలని, లేకుంటే ఫండ్స్ రావని కళాశాల ప్రిన్సిపాల్ సివిఎస్ఎస్. శాస్త్రి ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లారు.దీని పై సమగ్ర పరిశీలన జరిపి నివేదక ఇవ్వాలని తహశీల్దార్కు ఆర్డీవో ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొంకి అప్పారావు, తహసిల్దార్ కే రమాదేవి,డిటి లక్ష్మయ్య, పిఆర్ జెఈ శ్రీనివాసరావు, ఆర్అండ్ బి సాయి శ్రీనివాస్, వీఆర్వో వెంకటస్వామి పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో పాల్గొననున్న డిఎన్ఆర్ కళాశాల విద్యార్థులు



భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ క్రీడలకు డి.యన్.ఆర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 10 వ నుండి 14 వ తేదీ వరకు ఉత్తరాఖాండ్ ఖటిమ లో జరుగు 38 వ జాతీయ క్రీడలలో డిఎన్ఆర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మల్లఖంబ్ క్రీడలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటున్నారని కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ తెలియజేశారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) పాల్గొని గత కొన్ని సంవత్సరాలుగా డిఎన్ఆర్ కళాశాల నుండి విద్యార్థులు మల్లఖంబ్ మరియు రోప్ స్కిప్పింగ్ లో జాతీయ స్థాయిలో పాల్గొని విజేతలుగా నిలవడం అభినందనీయం అని తెలిపారు. ఈ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న పాఠశాల పి.యి.టి జి.పి.సి శేఖర్ రాజు ను అభినందించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.బి.వి.నరసింహరాజు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల నుండి 5 గురు విద్యార్థులు కె.వేణు సాయి %-% బి.ఎ.తృతీయ సంవత్సరం, ఆర్. ఏసు, బి.కాం మొదటి సంవత్సరం, డి.ప్రసాద్, బి.ఎ మొదటి సంవత్సరం, బి.సతీష్ బి.కాం మొదటి సంవత్సరం విద్యార్థులు మరియు జూనియర్ కళాశాల నుండి 3 విద్యార్థినీ విద్యార్థులు పి.గోపీ కృష్ణ, జూనియర్ ఇంటర్, జి.దివ్య జ్యోతి సీనియర్ ఇంటర్, బి.గోపిక ఆదిసాయి జ పోటీలలో పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శివాజీ రాజు, డి.యన్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.నరసింహరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎం. కోడూరు మోదమ్మకు 10 వేలు విరాళం..



మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండలంలోని ఎం.కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారికి మాడుగుల గ్రామానికి చెందిన కీర్తిశేషులు నూతిగట్టు సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు నాగ శంకర్,రామలక్ష్మీ దంపతులు ఆలయ అభివృద్ధి నిమిత్తం 10 వేల రూపాయలు విరాళంను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు, ముమ్మిన రమణ బాబు, గెంజి రాజేష్ కుమార్, కలిమి గోపాల్, శివ ,పోతిన జగదీష్, జొన్నపల్లి నాగరాజు,జాజిమొగ్గల చిరంజీవి, రాయపరెడ్డి కొండలరావు,కోన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో వీరవల్లి విద్యార్థి ప్రతిభ

హనుమాన్ జంక్షన్( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




తేదీ 4.2 2025 నుండి 6.2.2025 సెంట్రల్ జోన్ స్కూల్ గోగినేని పాలెం నందు మూడు రోజుల పాటు జరిగిన బాలుర సెంట్రల్ జోన్ ఆటలు పోటీల్లో భాగంగా స్కూల్ విద్యార్థి జస్వంత్ కుమార్ (9వ తరగతి )చెస్ విభాగంలో సెకండ్ ప్లేస్ లో (రన్నర్ ) గెలుపొందడం జరిగినది .గెలుపొందిన విద్యార్థిని గ్రామ పెద్దలు అయినటువంటి . ఉమా వర ప్రసాద్ గారు, రవీంద్ర గారు ,అజయ్ గారు, విద్యార్థి ని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గెలుపొందిన జస్వంత్ కుమార్ కు ఉమా వర ప్రసాద్ గారు వెయ్యి రూపాయల నగదు బహుమతిని విద్యార్థికి అందించడం జరిగినది .విద్యార్థి జస్వంత్ కుమార్ ని మరియు వ్యాయామ ఉపాధ్యాయుడైనటువంటి .లక్ష్మణ్ రావు గారిని పాఠశాల హెచ్.ఎం గారైనటువంటి పి .నిర్మల గారు మరియు ఉపాధ్యాయ సిబ్బంది సభ్యులు అభినందించడం జరిగినది.

# కులాల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్న పీవీ సునీల్ కుమార్

## పీవీ సునీల్ కుమార్ ను ఇప్పటికైనా తక్షణమే సస్పెండ్ చేయాలి....

### పోలీసు వాహనంలో వచ్చి మున్సిపల్ కార్యాలయంలో రౌడీయిజం చేసింది ఆయన అనుచరులే

### డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



ఉండి::( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఐపీఎస్ అధికారి, అంబేద్కర్ మిషన్ సంస్థ వ్యవస్థాపకుడు పీవీ సునీల్ కుమార్ కులాల కుంపట్లను రాజేసి ఆ వేడిలో చలి కాచుకోవాలని ప్రయత్నిస్తున్నాడని ఉండి నియోజకవర్గ ప్రజల ముందు సునీల్ కుమార్ రౌడీయిజం సాగదని ఉండి శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప శాసనసభాపతి రఘురామకృష్ణంరాజు అన్నారు. కులాల కుంపట్లను రాజేయడానికి వారిని, వీరిని కాకుండా తన కుమారుడి కంపెనీలోని వ్యాపార భాగస్వామిని రంగంలోకి దింపాడని అన్నారు. గతంలో జోగారావు, తులసి బాబు పోలీసు స్టిక్కర్లు అతికించిన కారులోనే ప్రయాణం చేసేవారు. వీరికి పీవీ సునీల్ కుమార్ ఏకంగా పోలీసు శాఖ వాహనాలను కూడా సమకూర్చేవాడు. పోలీసు వాహనాల్లోనే తిరుగుతూ, వీరు దందాలు చేస్తూ, డబ్బులు వసూలు చేసేవారు. బుధవారం నాడు జరిగిన సంఘటన ద్వారా, ఈ విషయం మరోసారి రుజువయిందని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు. పోలీసు స్టిక్కర్ ఉన్న వాహనంలో వచ్చి ప్రభుత్వ కార్యాలయం పై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కచ్చితంగా

చర్యలు తీసుకుంటుందనే తాను భావిస్తున్నట్లుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. పోలీస్ శాఖ అచేతనంగా ఉండదని, చర్యలు తీసుకోవడం మాత్రం కాసింత ఆలస్యం అయిన మాట నిజమేనని పేర్కొన్నారు. అయితే దేనికైనా సమయం రావాలని వెల్లడించారు. ఇటువంటి బ్లేటెంట్ దాడుల తరువాత కచ్చితంగా చర్యలు ఉంటాయనే అనుకుంటున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకే ఆక్రమణల తొలగింపు ....ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని ధర్మాపురం చెరువు చుట్టూ ఆక్రమణలను తొలగించాలని సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఆకివీడు నగర పంచాయతీలోని 30 శాతం మంది ప్రజలకు ధర్మాపురం చెరువు నుంచి మంచినీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. చెరువు చుట్టూ ఆక్రమణలతో పాటు, చెరువులోకి డ్రైనేజీ, సీవరేజి మురికినీరు కలుస్తోందని చెప్పారు. ఇదే సమస్యను ప్రధానంగా ప్రస్తావిస్తూ పత్రికల్లోనూ, మీడియాలోనూ కథనాలు రావడం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం చెరువు చుట్టూ అక్రమణాలను ఎప్పటినుంచో ఖాళీ చేయించాలని ప్రయత్నించినా చేయడం లేదని చెప్పారు. చెరువు చుట్టూ ఆక్రమణలు చేపట్టిన వారికి ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాలలో ఇంటి స్థలాలను ఇచ్చి ఖాళీ చేయించాలని కోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తూ ఉంటే, కొందరు వ్యక్తులు బుధవారం నాడు పోలీసు స్టిక్కర్ ఉన్న వాహనాన్ని (ఏపీ 09 డి ఈ 8001) వేసుకొని వచ్చి, మున్సిపల్ ఆఫీసు వద్ద గొడవకు దిగారని తెలిపారు. పోలీసులు వచ్చి మున్సిపల్ ఆఫీసు వద్ద గొడవ చేయటం ఏమిటని, వీళ్లు ఏమి పోలీసులని చెప్పి ఆరా తీయగా, వారంతా పీవీ సునీల్ కుమార్ స్థాపించిన అంబేద్కర్ మిషన్ సంస్థ కు చెందిన వ్యక్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సర్వీస్ రూల్స్ కు భిన్నంగా పివి సునీల్ కుమార్, అంబేద్కర్ ఇండియా మిషన్ సంస్థ స్థాపించిన విషయాన్ని, గతంలో ఎన్నోసార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. సర్వీస్ నిబంధనలను విచ్చలవిడిగా ఉల్లంఘిస్తూ, తోటి ఐపీఎస్ అధికారులు నివ్వెర పోయే విధంగా వ్యవహరిస్తున్నప్పటికీ, అతడి పై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. తనకు తాను ఒక సంఘసంస్కర్త లాగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో పక్కన పివి సునీల్ కుమార్ తన ఫోటో వేసుకొని సభలు, సమావేశాలను నిర్వహిస్తూ ప్రసంగాలను చేస్తున్నాడు. మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరిస్తున్నాడు. పీవీ సునీల్ కుమార్ కార్యకలాపాల గురించి గతంలోనే కేంద్ర ప్రభుత్వం నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రానికి ఎటువంటి నివేదిక అందజేయలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ఇప్పటివరకు నివేదిక అందినట్లు తనకైతే తెలియదని రఘురామ కృష్ణంరాజు చెప్పారు. ఇప్పటికీ పీవీ సునీల్ కుమార్ సర్వీసు నిబంధనలను ఉల్లంఘించి స్థాపించిన అంబేద్కర్ ఇండియా మిషన్ కార్యకలాపాల గురించి కేంద్రానికి నివేదిక వెళ్లలేదని నేను అనుకుంటున్నాను... కేంద్రానికి నివేదిక అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాను. ఇప్పుడు పీవీ సునీల్ కుమార్ మరింత బరితెగించి వ్యవహరిస్తున్నాడు.

పీవీ సునీల్ కుమార్ కు జోగారావు అత్యంత సన్నిహితుడు. సీనియర్ ఐపీఎస్ అధికారి పివి సునీల్ కుమార్ కు వెంకట జోగారావు అనే వ్యక్తి అత్యంత సన్నిహితుడని, అతడి పేరిట ఉన్న వాహనంలోనే వచ్చి ఆకివీడు మునిసిపాలిటీ కార్యాలయం వద్ద కొంతమంది వ్యక్తులు గొడవకు దిగారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. పీవీ సునీల్ కుమార్ తరపున ఆర్థిక లావాదేవీలను జోగారావు నిర్వహిస్తాడని, ఆర్థిక దందాలను తులసి బాబు చేస్తాడని ఆయన తెలిపారు. అక్రమంగా వచ్చిన డబ్బులను ఎలా వినియోగించాలో జోగారావు నిర్ణయిస్తాడని పేర్కొన్న రఘురామకృష్ణంరాజు, గతంలోనూ ఈ వ్యవహారానికి సంబంధించిన నివేదికలు ఉన్నాయని తెలిపారు. జోగారావు, పీవీ సునీల్ కుమార్ తనయులు హర్ష పాతాళ, రోహిత్ పాతాళ భాగస్వాములుగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీని నాలుగైదు ఏళ్ల క్రితం స్థాపించారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. జోగారావు, తులసి బాబు గతంలో సిఐడి చీఫ్ గా సునీల్ కుమార్ కొనసాగిన సమయంలో, సిఐడి కార్యాలయంలోనే ఉండేవారన్నాడు. వీరి ప్రమేయం లేకుండా ఈ సంఘటన జరిగే అవకాశం లేదన్నారు. ఆకివీడు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి గొడవకు దిగిన వారిలో అంబేద్కర్ ఇండియా మిషన్ ఈస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షుడు ఒకరైతే, వెస్ట్ గోదావరి జిల్లా ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న వ్యక్తి మరొకరిని తెలిపారు. ప్రస్తుతం సునీల్ కుమార్ వీఆర్లో కొనసాగుతున్నాడు. అతడికి పర్సనల్ స్టాఫ్ ఉండే అవకాశం లేదు. కానీ గతంలో అతడి వద్ద సీసీ గా పని చేసిన వ్యక్తి చెబితే, మున్సిపల్ కార్యాలయం వద్ద గొడవ చేయడానికి వీరు జోగారావు పేరిట ఉన్న వాహనానికి వేసుకొని వచ్చారని తెలిపారు. ఇది కచ్చితంగా పీవీ సునీల్ కుమార్ పనేనని రఘురామకృష్ణం రాజు అన్నారు. ఇంత విచ్చలవిడిగా తమ వాహనానికి పోలీస్ స్టిక్కర్ తగిలించుకొని బాహాటంగానే రౌడీయిజం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు వాహనానికి పోలీస్ అనే స్టిక్కర్ తగిలించుకొని రౌడీయిజం చేయడానికి వచ్చిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలన్నారు. తక్షణమే పీవీ సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నానని పేర్కొన్నారు. ఇదొక్కటే కాదు... ఇంకా అనేక కారణాలు ఉన్నాయి. ఈ సంఘటన ఎంతో దారుణం. ఈ సంఘటన నాకు తెలియదని పీవీ సునీల్ కుమార్ పేర్కొనడానికి ఏమాత్రం అవకాశం లేదన్నారు. చాలా స్పష్టంగా అతని వద్ద పనిచేసిన సీసీ నేరుగా ఫోన్ చేసి చెబితేనే, తాము వచ్చి గొడవకు దిగినట్లుగా వారు చెప్పినట్లుగా ఆధారాలు ఉన్నాయని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు.


# 8వ తేదీన కశింకోట గౌరీ పరమేశ్వరుల మహోత్సవం





అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఈ నెల 8వ తేదీన కసింకోటలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ వేగి గోపికృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రేపు ఏడవ తేదీన శుక్రవారం మధ్యాహ్నం కసింకోట గౌరీ పరమేశ్వరుల ఆలయం నుంచి సరే ఊరేగింపు కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు.శుక్రవారం జరిగే సారె ఊరేగింపు కార్యక్రమంలో కసింకోటలోని ప్రతి గడప నుంచి మహిళలు పాల్గొంటారని తెలిపారు. శనివారం తెల్లవారుజాము నుంచి కసింకోటలోని ప్రముఖులు, వ్యాపారవేత్తలు గ్రామ ప్రజలు గౌరీ పరమేశ్వరుని దర్శించుకుంటారని తెలిపారు.ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కసింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కసింకోట గౌరీ పరమేశ్వర మహోత్సవం సందర్భంగా ప్రముఖ డాన్సర్ వచ్చే వాళ్ళు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ వేగి గోపికృష్ణ, యోగి దొరబాబు వేగి వెంకట్రావు ఆడారి నరసింహారావు కాంద్రేగుల సతీష్,వేగి పాపారావూ, తాతి,వేగి సాయి తదితరులు పాల్గొన్నారు.










"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.